# శివానందలహరి



ఆవంచ సత్యనారాయణ



# శివానంద లహరి

✍

**శ్రీ లక్ష్మి**


## విక్టరీ పబ్లిషర్స్

డోర్. నెం. 30-17-3A, వారణాశివారి వీధి, సీతారాంపురం,
విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

# శివానంద లహరి

© Ln. I. Ramakumar, PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ : 2014

వెల : రూ. 60-00

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
**ఫోన్ : 0866 - 2444156**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
**ఫోన్ : (0866) 2570192, 2570309**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు - 500027.
**ఫోన్ : (040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

*Also available at*
**www.newshunt.com, www.kinige.com**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపులలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచిలలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరిముద్రణలో సరిచేయగలం. ఏవిషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియజేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 32987503888 విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

# మనవి

**“శంకరః సాక్షాత్ శంకరః”** అని స్తుతింపబడిన ఆదిశంకరాచార్యుడు పరమ శివ అవతారముగా పరిగణింపబడిరి. మానవ మనోవైకల్యానికి మూలకారణాలై వివిధ సిద్ధాంత చర్చోపచర్చలతో దిగ్భ్రమను కలిగించి, మానవుడు తన తోటి మానవుని ద్వేషించుటకు, హింసించుటకు, తోడ్పడుచుండిన వివిధ నాస్తికమత సిద్ధాంతముల కోలాహలము నుండి మానవ సమాజమును ఉద్ధరించి, విశ్వశాంతిని నెలకొల్పి, వివిధ విధములుగా ధర్మ రక్షణము చేయుటకు ఉద్భవించిన మనీషి, తత్త్వవేత్త ఆ ఆదిశంకరులే.

ఆ మహనీయుడు చేసిన దిగ్విజయ యాత్రకు ఫలముగా మానవసమాజములోని అన్యమత విద్వేష నిర్మూలనము స్వచ్ఛమైన ఆత్మతత్త్వము నెరింగించు వివిధ అభిప్రాయములు విజృంభించక సామాన్య మానవులను ఆకర్షించు ఒకే ఒక విధానమును ఖండించి, తన అభిప్రాయములను స్పష్టముగా అందరికి తెల్పి తమ జన్మను సార్థకము చేసుకొనిన మహామహిముడు ఆదిశంకరుడు. ఆయన భారతదేశమంతటికిని అద్వైతమే లక్ష్యమని బోధించి, ఆయా దేవతలకు గల ప్రాశస్త్యమును శృతి స్మృతి పురాణ ప్రమాణములతో నిర్ణయించి వారందరను ఆదిశంకరులు తన సిద్ధాంతమగు శాంకరాద్వైతము అంగీకరించునట్లు చేసిన మహామేధావి శంకరులు. తాను పుట్టిన కాలమునకు ముందు వివిధ మత కల్లోలములకు ఆలవాలమై ఉండిన భారతదేశమున ఉపనిషద్రహస్య విద్యాబోధన జ్యోతిని వెలిగించిన సహస్రరశ్మి శంకరుడు. ఆదిశంకరులు ప్రస్తుతము కేరళ అని చెప్పబడుచున్న చేర ప్రాంతమున జన్మించిన మహానుభావుడు. ఆదిశంకరులు మూడు వందలకు పైగా వివిధ దేవతాస్తోత్రములను రచించిన అనేక స్తోత్రములలో అతిప్రసిద్ధమైనవి శివానంద, సౌందర్యలహరులు. ఈ రెండింటిలోను శివానందలహరి కేవలము భక్తిప్రధానమైన ఉత్తమ స్తోత్ర గ్రంథము.

శివానందలహరి అనగా శివుని సేవించుచున్నప్పుడు లేక ధ్యానించునప్పుడు భక్తులు పొందే ఆనందప్రవాహము అని అర్థం.

శివానందలహరిలో భక్తులు పొందునట్టి ఆ భక్తి ఎట్టిదో ఆ ఆనంద విశేషమెట్టిదో పూర్తిగా వివరింపబడినది. సాధారణముగా శంకరుల వారి దివ్యనామము వినగానే ఆయన మహా వేదాంతి అను విషయము గుర్తుకు వచ్చును. కాని ఆయన ఎంత గొప్ప వేదాంతియో అంత గొప్ప కవిపుంగవుడు. ఆయన కవిత్వము అమృత ప్రవాహము. శివానంద లహరిలో ఆయన ప్రతిపాదించిన

**సర్వాలంకారయుక్తాం సరళపదయుతం సాధువృత్తాం సువర్ణాం**
**సద్భిసంస్తూయమానాం సరసగుణయుతాం లక్షితాం లక్షణాఢ్యామ్**
**ఉద్యద్భూషామ్ విశేషాముపగతా వినయామ్ ద్యోత మానార్థ రేఖామ్**
**కళ్యాణీమ్ దేవ గౌరీప్రియః మమ కవితాకన్యకామ్ త్వం గృహాణామ్**

అను శివానందలహరి చరమ శ్లోకం పఠించిన ఆయన కవితా లక్షణములు గోచరించును. ఇందు శ్లేషపూర్వకముగా కవితా కన్యకల ఇరువురి గుణములు చక్కగా వర్ణించబడినవి.

శంకరులు శివానందలహరిని శ్రీశైలమున ఉండినప్పుడు రచించిరని చెప్పుదురు. ఆయన శ్రీశైలమునకు వచ్చినప్పుడు క్రకచుడు అను కాపాలికుడు ఆయనను దేవికి బలి ఈయవలెనని సంకల్పించి ఆయన అంగీకారము పొందినట్లును, పద్మపాదుడు నృసింహస్వామివారి ఉపాసకుడగుటచే తధావిష్టుడై, క్రకచుని చీల్చి, చెండాడి, గురువును ఆ అపాయము నుండి తప్పించినట్లును చెప్పు ఒక ఐతిహ్యము కలదు. స్వామి శ్రీశైలమును దర్శించిన మాట యదార్థము.

కొందరు శివానందలహరిని పూర్వోత్తర పశ్చిమోత్తర అర్థములుగా వివరించిరి. పూర్వార్థమునందలి చివరి శ్లోకము **"సేవేశ్రీ గిరి మల్లిఖార్జున మహాలింగమ్ శివాలింగితమ్"** అను పాదముతో ఉత్తరార్థమునందలి మొదటి శ్లోకము పునః నపునః **"సాక్షాన్ మదియే మనోరాజీవే భ్రమరాదిపో నిరహతామ్ శ్రీశైలవాసీ విభూ"** అను పాదముతో ముగియుచున్నది.

ఆచార్యస్వాములు

**"అంకోళం నిజబీజసంతతి రయస్కాంతోపనం సూచిక"**
**సాధ్వీనైజవిభుం లతాక్షి రుహం సింధు స్సరిర్వల్లబామ్**
**ప్రాప్నోతీహాయథాతథా పశుపతేః పాదారవింద ద్వయం**
**చేతోవృత్తి రుపేత్య తిష్ఠతి సదా సాభక్తి రిత్యుచ్యేతే**

శ్లోకములందు కూడా భక్తిని నిర్వచించి ఉపమాన సామర్థ్యముచే అది సాన్నిధ్య సాలోక్య సారూప్య సాయుజ్య ముక్తులను చేకూర్చునని వర్ణించి ఉన్నాడు.

కొందరు శివుని పూజించుటకై పుష్పములను తెచ్చు ఉద్దేశముతో గంభీరములైన కాసారములను, విజనులైన విపినములను, విశాలములైన శైలమునకు పోవుదురు. హృదయములు అను సరోజములు తమలోనే ఉండగా, వానిని శివునకు అర్పించి చిరసౌఖ్యమును పొందు మార్గమును వారు ఎరుగరు కదా అని వేదశాస్త్రాధ్యయనము కంటెను బాహ్య పూజా నైవేద్యాదుల కంటెను, సన్యాసాద్యశ్రమ స్వీకారము కంటెను హార్ధమైన భక్తియే శివానుగ్రహ సంపాదనమును అధిక దక్షమగునని ఆయన వర్ణించియున్నారు. ఇట్లు ప్రతి శ్లోకమునందును వారు తమ కవితా కౌశలమును చూపుచూ పరమశివుని గురించి వ్యాజస్తుతులు గావించుచుందురు.

**అసనం గరళం ఫణీకలాపో**
**వసనం చర్మచ వాహనమ్ మహోక్షః**
**మమదాస్య సీకిం? కిమస్తి శంభో**
**తమ పాదాంబుజ భక్తి మేవ దేహీ**

ఇంకను శంభో! నీకు గరళము ఆహారము. పాములు ఆభరణము. చర్మము కట్టుబట్ట. ముసలి ఎద్దు వాహనము. నీవు నాకు ఏమిత్తువు? అసలు నీ వద్ద ఏమి కలదు. ఇత్యాది భావములు కల శ్లోకములు శివానందలహరిలో నిందాద్యోతకములుగా ఉన్నను, పరమభక్తి నిధానములై ఆనందమును కల్గించును. ఇట్టి శ్లోకములు భక్తులకు మహానందము కలుగజేయును.

శివానందలహరియందు శంకరుల కవిత్వము నిరవద్య హృద్యమైనది. ఆయన కవితాశక్తిని తెలుపుటకు ప్రతి శ్లోకము సాక్ష్యమగును. శంకరులు శివుని గుణములను

అనేక శ్లోకములలో వివరించిరి. ఆయన శ్లోకమునందలి విశేషణములు కొన్ని రూపవర్ణన పరములుగా ఉన్నను, కొన్ని పరబ్రహ్మ సూచకములు, సాభిప్రాయములు. శివుడు త్రయీవేద్యుడు. అనగా మూడు వేదములచేతనే తెలియదగినవాడు. చిదాలంబుడు, మహాదేవుడు, సకలజగద్యోగ క్షేమ దురంధరుడు, బాహ్యాంతర వ్యాప్తి, సర్వజ్ఞులు, నిత్యానంద రసాలయుడు, సురముని స్వాంతాభుజాతాలయుడు, తస్కరపతి, విహారి, పశుపతి, నిత్యుడు, కోటి సూర్యప్రభుడు, కైవల్య సౌఖ్యప్రదుడు, శివునివర్ణించు జిహ్వయే జిహ్వ, ఆయనను దర్శించు నయనములే నయనములు. ఆయనను స్మరించువాడే ధన్యుడు.

**ప్రభుస్త్వం దీనానామ్ ఖలు? పరమబంధుః పశుపతే**
**ప్రముఖ్యోహం తేషామసి కిముత బంధత్వ మనోయోః?**
**త్వయై క్షతవ్యాశ్వివా మదపరాదాశ్చ సకలాః**
**ప్రయక్తార్తవ్యం మదవనవ్యం బంధుసరణి**

పశుపతీ! నీవు దీనులకు పరమబంధుడవు. నేను అట్టి దీనులలో అగ్రేసరుడను. ఇంతకంటెను మన ఇద్దరికిని బంధుత్వము ఏమి కావలయును? నేను చేయు అపరాధములన్నింటినీ శివా నీవే క్షమింపవలెను. నీవే ప్రయత్నపూర్వకముగా నన్ను రక్షింపవలెను. అప్పుడే మన బంధుత్వము సార్థకమగును.

ఇట్టి పరమ మహాసుందరమగు ఆదిశంకరుల శివానందలహరి పఠితులందరికిని శివసాయుజ్యము కల్గించుగాక! ఇది భక్తితో చదువుకొని, పరమశివుని దయ పొందాలనుకొనేవారి కరకమలాలను అలంకరించాలని మా కోరిక. మంత్ర తంత్ర శాస్త్రాలపై ఆసక్తి కలవారు ఆయా విషయములు ఉన్న వ్యాఖ్యాన గ్రంథాలను పరిశీలించవచ్చును.

ఈ పుస్తకాన్ని ప్రచురించిన **విక్టరీ పబ్లిషర్స్ అధినేత శ్రీ ఇమ్మడిశెట్టి రామ కుమార్‌గారికి** అనేక నమస్సులు. వారికి వారి కుటుంబానికి పరమశివుని అనుగ్రహం లభించు గాక!

**విజయవాడ** పండితపాదరేణువు

కార్తీకమాసం, **2014** ***ఆవంచ సత్యనారాయణ***



# శివానంద లహరి

*కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం నిజతపః*
*ఫలాభ్యాం భక్తేషు ప్రకటితఫలాభ్యాం భవతు మే*
*శివాభ్యా మస్తోక త్రిభువన శివాభ్యాం హృది పున*
*ర్భవాభ్యా మానందస్ఫురదనుభవాభ్యాం నతి రియమ్ ॥* ...... 1

**టీక :** కలాభ్యాం = సాదాఖ్య అను చంద్రకళారూపులును, చూడా, అలంకృత, శశి, కలాభ్యాం = తలలయందు అలంకరింపఁబడిన చంద్రుని యొక్క రేఖలు కల వారును; నిజ,తపః, ఫలాభ్యాం = తమ తపస్సులకు ఫలములైనవారును, భక్తేషు = భక్తులయందు; ప్రకటిత, ఫలాభ్యాం = ప్రకటింపఁబడిన ఫలములు కలవారును, అస్తోక, త్రిభువన, శివాభ్యాం = అధికముగా ముల్లోకములకును, మంగళ మెవరివలన కలుగునో అట్టివారును, హృది = హృదయమందు, పునః, భవాభ్యాం = మాటిమాటికిని ఉదయించువారును; ఆనంద, స్ఫురత్, అనుభవాభ్యాం = ఆనందముయొక్క ప్రకాశించు అనుభూతికలవారును (ఆనందమయులును). అగు, శివాభ్యాం = శివాశివులిరు వురికిని, మే = నాయొక్క, ఇయం = ఈ, నతిః =నమస్కారము, భవతు = అగుగాక.

**తా :** సకల కళాస్వరూపులును, శిఖలో చంద్రరేఖను అలంకరించుకున్న వారును, తపస్సుచేత ఒకరినొకరు పొందిన వారును, భక్తులకు కోరిన వరములను ప్రసాదించు వారును, మంగళ మూర్తులును, ముల్లోకాలకు శుభాలను ప్రసాదించువారును, ధ్యాన సమయంలో హృదయమున సాక్షాత్కరించువారును, వరమానందముతో కూడిన స్వరూప సాక్షాత్కారం గలవారును అగు ఉమామహేశ్వరులకు నమస్కరించుచున్నది.

***గళంతీ శంభోత్వచ్చరిత సరితః కిల్బిషరజో***
***దళంతీ ధీకుల్యా సరణిషు పతంతీ విజయతామ్***
***దిశంతీ సంసారభ్రమణ పరితాపోప శమనం***
***వసంతీ మచ్చేతో హ్రదభువి శివానందలహరీ॥ ..... 2***

**టీక :** శంభో = శివా; త్వత్, చరిత, సరితః = నీ చరిత్ర మనెడు నదినుండి; గళంతీ = జాఱుచున్నట్టియు, కిల్బిష, రజః = పాపమనెడు ధూళిని, దళంతీ = అణచుచున్నట్టియు, ధీ, కుల్యా, సరణిషు = మానవుల బుద్ధులు అనెడు కాలువల మార్గములందు, పతంతీ = పడుచున్నట్టియు, సంసార భ్రమణ, పరితాప ఉపశమనం = జననమరణరూప సంసారమునందు పరిభ్రమించుట వలని సంతాపమునకు ఉపశాంతిని, దిశంతీ = ఇచ్చుచున్నట్టియు, మత్‌చేతః, హ్రద, భువి = నాచిత్తమనెడు మడుగు ప్రదేశమునందు, వసంతీ = నిల్చున్నదియు; అగు శివ, ఆనందలహరీ = శివుని దర్శించుట లేక ధ్యానించుట వలన కలుగు ఆనందము అను ప్రవాహము, విజయతామ్ = జయము పొందుఁగాక!

**తా :** ఓ శంభో! నీ చరిత్ర అను నది నుండి ప్రవహించుచు పాపములు అను ధూళిని అణచివేస్తూ, బుద్ధి అనే పిల్లకాలువల త్రోవలో ప్రసరిస్తూ, జనన మరణ రూప సంసార చక్రభ్రమణం వల్ల కలిగిన పరితాపానికి ఉపశాంతినిస్తూ, నా మనస్సనే మడుగులో నిలిచియున్న పార్వతీపరమేశ్వరుల వలన కలిగిన ఆనంద ప్రవాహము సర్వోత్కృష్టముగా వుండుగాక!

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Sivanandalahari

* * *